## క్లుప్తంగా

### ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణనాయక్



అంబేడ్కర్, గాంధీ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నాయకులు

**కందుకూరు:** ప్రజాసంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణ నాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గూడూరు, కటికపల్లి, అన్నోజిగూడ, సరస్వతిగూడల్లో జైబాపు,జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీజేపీ మతతత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆ పార్టీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. మహనీయుల మార్గంలో అందరూ నడవాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్‌గౌడ్, నాయకులు సురేందర్, ప్రశాంత్, విష్ణు, సులేమాన్, అజ్జు, జగన్, పాండు, అబ్జల్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణ, హనుమంత్‌రెడ్డి, పాండురంగారెడ్డి, బాబు, యాదయ్య, జగదీశ్, నవీన్, ఫయాజ్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### గెలుపోటములు సమానంగా స్వీకరించాలి



పోటీలను ప్రారంభిస్తున్న వెంకటేశ్‌గౌడ్

**కందుకూరు:** యువత గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.వెంకటేశ్‌గౌడ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని వైఎస్సార్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కందుకూరు జూనియర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తున్నానన్నారు. యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో యువకులు వి.సురేశ్, రఘుబాబు, ఎండీ అజీజ్, ఎండీ ఫయాజ్, అఖిల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక



ఎమ్మెల్యే సబితారెడ్డితో లచ్చానాయక్ తదితరులు

**కందుకూరు:** ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మండల పరిధిలోని పెద్దమ్మతండాకు చెందిన సీనియర్ నాయకుడు సభావత్ లచ్యానాయక్ తిరిగి బీఆర్‌ఎస్ గూటికి చేరుకున్నాడు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్‌ముదిరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఎమ్మెల్యే సబితారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన ఆయనకు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. గతంలో మాదిరిగానే పార్టీలో సముచిత స్థానం కలిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు హామీనిచ్చారు. ఆయనతో పాటు పార్టీలో చేరిన మాజీ ఉపసర్పంచ్ రేఖ్యానాయక్, లక్ష్మణ్‌నాయక్, విజయ్‌నాయక్ తదితరులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.మేఘనాథ్‌రెడ్డి, డైరెక్టర్ పి.పాండు, నాయకులు దామోదర్‌గౌడ్, రాజునాయక్, రాజశేఖర్‌రెడ్డి, కార్తీక్, దీక్షిత్‌రెడ్డి, తేజనాయక్, వెంకటేశ్, జైపాల్, దేవులనాయక్, మోతీలాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు పండ్లు పంపిణీ



విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**కందుకూరు:** మాజీ హోంమంత్రి పి.ఇంద్రారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు కొత్తగూడ పరిధిలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, దాసర్లపల్లి మాజీ సర్పంచ్ టి.దేవేందర్, బాచుపల్లి ఎంపీటీసీ మాజీ సభ్యుడు జి.సురేశ్, దెబ్బడగూడ మాజీ సర్పంచ్ డి.జంగయ్య, యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు

మంగళవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి, ద్వితియ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడంతో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.



ఎం.వైశాలి- బైపీసీ 948/1000

**మీర్‌పేట:** మీర్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ మొదటి సంవత్సరంలో 43 శాతం, ద్వితియ సంవత్సరంలో 46 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఎస్.రామకృష్ణ తెలిపారు.



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో కళాశాల అధ్యాపక బృందం

## సత్తా చాటిన విశ్రా కళాశాల విద్యార్థులు

**మీర్‌పేట:** బాలాపూర్ చౌరస్తాలోని విశ్రా జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల డైరెక్టర్ దొర్బల హరిహరనాథ శర్మ తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో ఆకుల ఐశ్వర్య 466/470, దొర్బల హృషికేశ, ఆకుల శ్రావ్య, ఇందిర పానీగ్రహీలు 464/470, నర్సగళ్ల తణ్మయి 462, పిచ్చిక సాయి దీపిక, కంభం జాన్హవి 460, బైపీసీలో ఎస్.సాయి తేజస్విని, సామ ముగ్ధారెడ్డి 436/440, బి.గాయత్రి 434/440, సీహెచ్.మేధాకృష్ణ 433/440. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో వి.శృతి 990/1000, శ్రీమైనిమ 985/1000, కే.రితికారెడ్డి, నీతూకుమారి, చట్టి తేజశ్రీ 983/1000, నాగశైనా 982/1000, అజితేష్ 981/1000, కే.శేషాంక్‌గుప్తా 980/1000 మార్కులు సాధించారని, 92 శాతం ఉత్తీర్ణతతో ఏ గ్రేడ్ సాధించారని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

## కందుకూరు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు..



ముస్కాన్ బైపీసీ 992/1000 | పి.తేజస్విని ఎంపీసీ 954/1000 | ఎస్.అశ్విని సీఈసీ 902/1000 | టి.చైతన్య ఎంపీసీ 885/1000
కె.విఘ్నేష్ ఎంపీసీ 459/470 | ఎ.అక్షర సీఈసీ 488/500 | ఎ.శ్రీజ బైపీసీ 424/440 | ఐ.అక్షిత ఎంపీసీ 455/470

**కందుకూరు:** మండల పరిధిలోని నేదునూరు మోడల్ కళాశాల, కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో మంచి మార్కులు సాధించారు. ఇంటర్ ద్వితీయ ఫలితాల్లో బైపీసీ విభాగంలో మోడల్ కళాశాల విద్యార్థిని ముస్కాన్ 992 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే కళాశాలకు చెందిన జి.రమ్యశ్రీ 987 మార్కులు, జి.పూజిత 979 మార్కులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన టి.చైతన్య 885 మార్కులు సాధించి ఆ తర్వాతి స్థానాల్లో నిలిచారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కె.విఘ్నేష్ 459 మార్కులు, మోడల్ కళాశాల విద్యార్థులు ఐ.అక్షిత 455, కె.శివనందిని 452, ఎం. సింధూజ 445 మార్కులతో వరుస స్థానాల్లో నిలిచారు. బైపీసీ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఏ.శ్రీజ 424, మోడల్ కళాశాల విద్యార్థులు బి.కావ్య 417, ఇస్రత్ 391, కె.దివ్య 377 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఏ.అక్షర 488, మోడల్ కళాశాల విద్యార్థులు ఎస్.ఝాన్సీ 464, జి.దివ్య 455, ఎండీ ఆసియాబేగం 442, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎండీ సుమయ 435, జి.అనూష 430 మార్కులు సాధించి వరుస స్థానాల్లో నిలిచారు. కాగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరంలో 41 శాతం, ద్వితీయ సంవత్సరంలో 70 శాతం ఫలితాలు సాధించింది. మోడల్ కళాశాల ప్రథమ సంవత్సరంలో 47 శాతం, ద్వితీయ సంవత్సరంలో 60 శాతం ఫలితాలు సాధించింది.

## ఇంటర్ విద్యార్థుల ప్రతిభ



వింద్యశ్రీ, ఎంపీసీ 993/1000 | స్వాతి, ఎంపీసీ 992/1000
పి.కావేరి, ఎంపీసీ 992/1000 | జాహ్నవి, ఎంపీసీ 992/1000
హిమబిందు, బైపీసీ 991/1000 | భానుశ్రీ, బైపీసీ 991/1000

**హుడాకాంప్లెక్స్:** సరూర్‌నగర్ గురుకుల కళాశాలలో విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 211 విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 208 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 222 మందికి గాను 214 మంది ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రస్మిత అభినందించారు.

## సరూర్‌నగర్ జూనియర్ కళాశాల విద్యార్థులు..



తహసీన్ బైపీసీ 978/1000 | పి.దార్తి ఎంపీసీ 950/1000

**హుడాకాంప్లెక్స్:** ఇంటర్ ఫలితాలలో సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపాల్ అనూరాధ తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించారు. 61.11 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ మదీహా తహసీన్ 978/1000 మార్కులతో మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీసీలో పి.దార్తి 950/1000 మార్కులతో, హెచ్ఈసీలో ఇ.జ్యోతి 686/1000, ఏఅండ్‌టీలో వి.శ్వేత 899/1000 ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ కళాశాలలో..

**మహేశ్వరం:** మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ ఇంటర్ జూనియర్ కాలేజీ విద్యార్థులు మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో 109 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 82 మంది ఉత్తీర్ణత సాధించి 75 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 113 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 97మంది ఉత్తీర్ణులై 85.8 శాతం పాసయ్యారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వై. సుబహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాల్ మాధవిలత అభినందించారు.



కె.శివశంకర్ ఎంపీసీ 985/1000 | పి.మహేందర్ 966/1000 | బాల్‌రాజ్ 942/1000 | లోకేష్ హెచ్ఈసీ 952/1000 | కె. విఘ్నేష్-సీఈసీ 967/1000

# సాయిరెడ్డిగూడలో ధరిత్రీ దినోత్సవం



పర్యావరణం పరిరక్షణపై ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

**కందుకూరు:** ధరిత్రీ దినోత్సవంతో పాటు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్(సీజీఆర్) పర్యావరణ సంస్థ 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఆ సంస్థ గ్రామ నిర్వాహకురాలు దీపిక ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని సాయిరెడ్డిగూడలో విద్యార్థులకు పర్యావరణం, జీవవైవిధ్యం, వ్యవసాయం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులతో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వారితో మొక్కలు నాటించి, పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, మజ్జిగ, రాగి జావ అందించారు. ఈ సందర్భంగా సీజీఆర్ సంస్థ ప్రతినిధి రజనీకాంత్ మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి సురక్షితమని, ప్లాస్టిక్ అధికంగా వినియోగించడంతో భూమి కాలుష్యం అవుతుందన్నారు. దీంతో సమస్త జీవకోటికి హాని కలుగుతుందన్నారు. అందరూ పర్యావరణాన్ని కాపాడుకునేలా మొక్కలు నాటి సంరక్షణ చేపట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఏ.నాగరత్నం, ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



అంబేడ్కర్‌నగర్‌లో పాదయాత్ర చేస్తున్న మాజీ కార్పొరేటర్ నర్సింహారెడ్డి, నాయకులు

**మీర్‌పేట:** మీర్‌పేట కార్పొరేషన్ జిల్లెలగూడ అంబేడ్కర్‌నగర్‌లో మంగళవారం మాజీ కార్పొరేటర్ బైగళ్ల బాలమణి ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పాదయాత్ర ద్వారా ఇంటింటికీ వెళ్లి రాజ్యాంగం గురించి వివరించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తోందని, మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకమై రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు నరేందర్, సిద్దాల దశరథ, చల్లా బాల్‌రెడ్డి, గజ్జెల రాంచందర్, పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, గంగమ్మ, సుగుణ, పద్మ, అరుణ, బైగళ్ల ఓంప్రకాశ్, భిక్షపతి, దండు యాదయ్య పాల్గొన్నారు.

# అర్హులందరికీ పథకాలు అందించాలి



ఇళ్ల పునఃపరిశీలనలో పాల్గొన్న భిక్షపతిచారి

**బీజేపీ మండల అధ్యక్షుడు భిక్షపతిచారి**

**మీర్‌పేట:** అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలని మాజీ కార్పొరేటర్, బీజేపీ మీర్‌పేట అధ్యక్షుడు భిక్షపతిచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం 27వ డివిజన్ సిర్లాహిల్స్‌లో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల పునఃపరిశీలన ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విచారణల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని, లేకపోతే ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి దుర్గ, వార్డు ఆఫీసర్లు సాయికిరణ్, నరేశ్, వినయ్‌కుమార్ ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్



శివప్రసాద్‌కు నియామకపత్రం అందజేస్తున్న చల్లా నర్సింహారెడ్డి

**హుడాకాంప్లెక్స్:** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సరూర్‌నగర్‌కు చెందిన చిక్కుళ్ల శివప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మహ్మద్ ఇస్తియాక్ గుల్షాని, డివిజన్ ఉపాధ్యక్షులు తాండ్ర భాస్కర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలికి సన్మానం

**మొయినాబాద్‌రూరల్:** ఉద్యోగ రీత్యా విరమణ సహజమేనని, విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదగడానికి కృషి చేసిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఎప్పుడు మరచిపోలేరని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు యూ.పోచయ్య అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్ చౌరస్తాలోని విజయ్‌తాగూర్ ఫంక్షన్‌హాల్‌లో హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న పర్వతపల్లి కళావతి పదవీ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న కళావతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత అవార్డు పొందారని ఆమె సేవలను గుర్తుచేశారు. వివిధ పాఠశాలల నుంచి పెద్దఎత్తున ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, నాయకులు తరలివచ్చి కళావతి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మండల మాజీ విద్యాధికారి వెంకటయ్య, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి యాదవ్, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పోచయ్య, టీపీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, మాజీ ఎంపీపీ పాండుగౌడ్, లక్ష్మారెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంద్రారెడ్డి ఆశయాలు సాధిస్తాం

**మొయినాబాద్:** ఇంద్రారెడ్డి కుటుంబానికి రాజకీయ జీవితాన్ని ఇచ్చింది చేవెళ్ల ప్రజలేనని, నియోజకవర్గ ప్రజలకు తమ కుటుంబం రుణపడి ఉందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మాజీ హోంమంత్రి దివంగత ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ కేంద్రంతో పాటు చిలుకూరు, మండల పరిధిలోని రెడ్డిపల్లిలో ఇంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంద్రారెడ్డి ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. రాజకీయంగా నిలబెట్టిన చేవెళ్ల ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ఇంద్రారెడ్డి కుటుంబం ఎంతో కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో ఆమె తనయుడు కౌశిక్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు జయవంత్, సర్పంచ్‌ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు కోట్ల నరోత్తంరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్‌లు డప్పు రాజు, రవూఫ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్‌మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్, కృష్ణారెడ్డి, శ్రీహరియాదవ్, ఎంపీటీసీ మాజీ సభ్యులు మాణిక్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, నాయకులు అంజిరెడ్డి, గణేశ్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, తిరుపతిరెడ్డి, నర్సింహాగౌడ్, సంజీవరావు, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ముర్తుజగూడలో..**

**మొయినాబాద్‌రూరల్:** మండల పరిధిలోని నక్కలపల్లి, ముర్తుజాగూడలో దివంగత ఇంద్రారెడ్డి విగ్రహాలకు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులకు న్యాయం చేయాలి

**మొయినాబాద్‌రూరల్:** నాయీబ్రాహ్మణులకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మండల నాయీబ్రాహ్మణులు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. మంగళవారం మంత్రి కార్యాలయంలో వారు మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వినతిపత్రం అందజేస్తూ గత ప్రభుత్వంలో నాయీబ్రాహ్మణులకు ఉచిత కరెంటు అందించారని, ప్రస్తుతం తమను కరెంటు బిల్లులు కట్టాలని అధికారులు వేధిస్తున్నారని వివరించారు. మంత్రి స్పందిస్తూ కరెంటు బిల్లులకు ఎవరైనా వస్తే వాట్సాప్ కాల్ ద్వారా ఫోన్ చేయాలని తెలిపినట్లు వివరించారు.